# 6

# ఇమ్మానుయేలు దేశంపై దాడి

## (యెషయా 8)

శత్రుసైన్యాలు యూదాను అన్ని వైపులనుండి ముట్టడిస్తుంటే తన ప్రజలను వారి నుండి కాపాడుకోడానికి ఆహాజు దేవునిమీద ఆధారపడి ఆయనయందు నమ్మకముంచడానికి బదులుగా ఆహాజు అష్షూరు వారిని ఆశ్రయించడానికి నిశ్చయించుకున్నాడని, అందువల్ల జరిగే భయంకరమైన పరిణామాలను గురించి దేవుడు యెషయాకు ముందుగానే తెలియజేశాడు. రాజు అతని ప్రజల అపనమ్మికవలన దేశానికి ఎంతో విపత్తు కలిగింది.

### ప్రస్తుతమున్న ఆపద (8:1-4)

> మరియు యెహోవా నీవు గొప్పపలక తీసుకొని మహేరు షాలాల్, హాష్ బజ్ అను మాటలు సామాన్యమైన అక్షరములతో దానిమీద వ్రాయుము. నా నిమిత్తము నమ్మకమైన సాక్ష్యము పలుకుటకు యాజకుడైన ఊరియాను యెబెరెక్యాయు కుమారుడైన జెకర్యాను సాక్షులనుగా పెట్టెదనని నాతో చెప్పగా నేను ప్రవక్త్రియొద్దకు పోతిని; ఆమె గర్భవతియై కుమారుని కనగా యెహోవా - అతనికి మహేరు షాలాల్ హాష్ బజ్ అనుపేరు పెట్టుము. ఈ బాలుడు - నాయనా అమ్మా అని అననేరకమునుపు అష్షూరురాజును అతని వారును దమస్కు యొక్క ఐశ్వర్యమును షోమ్రోను దోపుడు సొమ్మును ఎత్తికొని పోవుదురనెను.

"పెద్దపలక" (1 వచనం) దీన్ని "పెద్ద ప్రకటన పత్రిక" అని కూడ అనువదింపవచ్చు. బహుశా దీన్ని అందరూ చదవడానికి వీలుగా వ్రాయబడిన సందేశం అని చెప్పవచ్చు. "త్వరత్వరగా అనేది దోపుడు సొమ్ము, వేగముగా అనేది ఎర" అనే గూఢార్థమైన మాటలు వ్రాయవలెను. ఈ పదసముదాయం 4వ వచనంలో విశదీకరించబడినది. ఎందుచేతనంటే ఈ పేరు యెషయా యొక్క రెండవకుమారునికి పెట్టబడినది.

మోషే ధర్మశాస్త్రము యిద్దరు "నమ్మకమైన సాక్షులుయొక్క సాక్ష్యాన్ని" కోరుతుంది (2 వచనం). ఎందుకంటే ప్రాముఖ్యమైన విషయాలను చట్టబద్దంగా స్థిరపరచడానికి (ద్వితీయోపదేశకాండము 19:15; హెబ్రీయులకు 10:28). యేసు ద్వితీయోపదేశకాండము 19:15ను ప్రస్తావించాడు, అది యే సందర్భంలోనంటే సంఘ క్రమ శిక్షణలో యిద్దరు సాక్షుల నిర్ధారణ అవసరం కాబట్టి (మత్తయి 18:16).

ఊరియా అనే యాజకుడు ఎందుచేత ఎంపికచేయబడినాడంటే అతని నమ్మకతను బట్టి కాదుగాని అతనికి అధికారాన్ని బట్టి మాత్రమే. అతని గురించి మరో వివరణ ఎక్కడ నమోదుచేయబడిందంటే అతడు దమస్కులోయున్న అన్యుల బలిపీఠం యొక్క నమూనాతో యెరూషలేములో ఒక బలిపీఠాన్ని నిలిపినాడు అనునది (2 రాజులు 16:10-16). 2 రాజులు గ్రంథంలో అతడు ఊరియా అని పిలువబడినాడు.[1] జెకర్యా అనే మరో సాక్షి అతడెందుకు గర్తింపుపొందినాడంటే అతడు ప్రభువు మీద ఆధారపడవలసినదిగా ఉజ్జియాకు నేర్పించినాడు కాబట్టి (2 దినవృత్తాంతములు 26:5).

3వ వచనంలోని ప్రవక్త్రి యెషయాకు భార్యయై యున్నది. అసలు ఆమె ప్రవచించినదో లేదో అన్న సంగతి ఎక్కడా కనిపించదు. యెషయా యొక్క రెండవ కుమారుడు "మహేరు షాలాల్ హాష్ బజ్" అను తన పేరు ఎలా పొందగల్గినాడంటే యెషయా ఆపేరును పలకమీద వ్రాయవలసినదిగా ఆజ్ఞాపించినందున.

ఆ పలకమీద వ్రాయబడిన యెషయా కుమారుని పేరుకు వున్న అర్థాన్ని ప్రభువే విశదీకరించినాడు: బాలుడు చిరుచిరు మాటలు మాట్లాడడం నేర్చుకునేంతవరకు "ఈ బాలుడు – నాయనా అమ్మా అని అననేరకమునుపు అష్షూరురాజును అతని వారును దమస్కు యొక్క ఐశ్వర్యమును షోమ్రోను దోపుడు సొమ్మును ఎత్తికొని పోవుదురనెను" (4 వచనం). ఔను, ఈ ప్రవచనం రెండు సంవత్సరాల తరువాత ఎలాగైనా నెరవేరింది. అష్షూరువాడైన తిగ్లత్పిలేసెరు ఇశ్రాయేలు ప్రజల్ని చెరగొని పోయినాడు. అది క్రీ.పూ. 733లో (కేంద్రమైన సమరయనుండి. అది ప్రాతినిధ్యం వహించబడినది) అతడు ఆరాము లేక సిరియా యొక్క రాజధానిని దమస్కు పట్టణాన్ని ముట్టడించి నాశనం చేశాడు. అది క్రీ.పూ. 732వ సంవత్సరంలో యెషయా యొక్క ప్రవచనం ఎంత ఖచ్చితమైనదో రాజులు, ప్రజలు బాగా గ్రాహ్యం చేసుకున్నారు.

## రాబోవుచున్న విపత్తు (8:5–10)

5వ వచనం నుండి 8వ వచనం వరకు వున్న విభాగంలో అష్షూరు సైన్యాల శక్తిని అండచూచు కొంటూ ప్రభువు మీద ఆధారపడకపోవడం వల్ల వచ్చే విపత్తు గురించి వివరించబడింది.

> మరియు యెహోవా ఇంకను నాతో ఈలాగు సెలవిచ్చెను – ఈ జనులు మెల్లగా పారు షిలోహు నీళ్లు వద్దని చెప్పి రెజీనునుబట్టియు రెమల్యా కుమారునిబట్టియు సంతోషించుచున్నారు. కాగా ప్రభువు బలమైన యూఫ్రటీసునది విస్తార జలములను, అనగా అష్షూరు రాజును అతని దండంతటిని వారిమీదికి రప్పించును; అవి దాని కాలువలన్నిటిపైగా పొంగి ఒడ్డులన్నిటిమీదను పొర్లిపారును. అవి యూదా దేశములోనికి వచ్చి పొర్లి ప్రవహించును; అవి కుతికల లోతగును. ఇమ్మానుయేలూ, పక్షి తన రెక్కలు విప్పునప్పటివలె దాని రెక్కల వ్యాపకము నీ దేశ వైశాల్య మంతటను వ్యాపించును.

"ఈ జనులు మెల్లగా పారు షిలోహు నీళ్లు" (6 వచనం). యెరూషలేమునకు కావలసిన అతి ముఖ్యమైన నీటిని సరఫరా చేసింది. గోడలు గవునులకు బైటనున్న గీహోను నీటి బుగ్గలనుండి పట్టణములోనికి నీటి పాయలుగుండ నీరు ప్రవహించెను. అష్షూరు రాజు యొక్క ఘనత యూఫ్రటీస్ యొక్క విస్తారమైన జలములతో పోల్చబడినది (7 వచనం). ఆ గొప్ప వరద నీరు ఆ దేశంలోనికి జలము ప్రవహించును. ఇక్కడ రెండు విభిన్న భావాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి, ఒకటి అష్షూరు శక్తిసామర్థ్యాలను తలపిస్తున్న యూఫ్రటీసు బాహ్య గాంభీర్యాన్ని తెలుపుచున్నది మరియు నిర్మలంగా ప్రవహిస్తున్న జలాలు ప్రభువు యొక్క సహాయానికి సూచనగా అంతరంగికంగా తెల్పుచున్నది. అష్షూరు వారి వల్ల సంభవించిన భీభత్సాన్ని గమనించినట్లయితే J. Alec Motyer గారు చెప్పిన ఒక మాట గుర్తొస్తుంది "ప్రపంచాన్ని ఎన్నుకోవడమంటే దాన్ని సంపాదించుకొనుటయే" అని అర్థం.[2]

"ఓ ఇమ్మానుయేలు" (8 వచనం) అనే మాట అష్షూరు వారు చేసిన నష్టం భీభత్సం అంతటిలో అయిపోలేదని తెల్పుచున్నది. Homer Hailey గారు యిలా అంటున్నాడు, "ఆ

దేశముగాని పట్టణముగాని పూర్తిగా ధ్వంసము చేయబడదు. ఎందుచేతనంటే ఇమ్మానుయేలు త్వరలో జన్మించబోవుచున్నాడని దేవుడు వాగ్దానం చేసియున్నాడు కాబట్టి (7:14). ఆయన జన్మించబోవుదేశాన్ని ఆయన భద్రపరుస్తాడు. ఆయన వచ్చి సీయోనును కూడ క్షేమంగా వుంచుతాడు."[3]

"జనులారా, రేగుడి మీరు ఓడిపోవుదురు;
దూరదేశస్థులారా, మీరందరు ఆలకించుడి
మీరు నడుము కట్టుకొనినను ఓడిపోవుదురు
నడుము కట్టుకొనినను ఓడిపోవుదురు.
ఆలోచన చేసికొనినను అది వ్యర్థమగును
మాట పలికినను అది నిలువదు.
దేవుడు మాతోనున్నాడు."

ఇక్కడ ఈ 9 మరియు 10 వచనాలు ఈ భాగానికి సరైన ముగింపుగా వున్నాయి. "ఓడి పోవుట ... వ్యర్థమగుట" అనే మాటలు యెషయా మరలా మరలా వాడుచున్నాడు. దేవుని ప్రజలపైకి అనేక రాజులు రాజ్యాలు వచ్చిపడవచ్చు, ఎంతో భీభత్సాన్ని సృష్టిద్దామనుకొనవచ్చు .కాని వారి "ప్రణాళికలు" మరియు వారి "అభ్యర్థనలు" నిలువనే నిలువదు సుమా! ఆ రోజుల్లో ఎవరో అన్నట్లు "మనిషి ప్రతిపాదించేదొకటి, దాన్ని కొట్టిపారేసేది దేవుడు" దేవుని ఉద్దేశాలను మళ్ళించాలని దేశాలు చేస్తున్న ప్రయత్నాలన్ని ఒట్టి విలువలేనివి అన్న విషయాన్ని కీర్తనలు 2:1-6 భాగంలో ఎంతో చక్కగా వివరించబడియున్నది. ముఖ్యముగా 4 వచనం గమనించినట్లయితే, "ఈ బాలుడు-నాయనా అమ్మా అని అననేరకమునుపు అష్షూరురాజును అతని వారును దమస్కు యొక్క ఐశ్వర్యమును షోమ్రోను దోపుడు సొమ్మును ఎత్తికొని పోవుదురనెను."

## ఏ విపత్తు అయినా (8:11-22)

ఈ జనులమార్గమున నడువకూడదని యెహోవా బహుబలముగా నాతో చెప్పియున్నాడు;
నన్ను గద్దించి యీ మాట సెలవిచ్చెను - ఈ ప్రజలు బందుకట్టు అని చెప్పునదంతయు బందుకట్టు అనుకొనకుడి,

వారు భయపడుదానికి భయపడకుడి దానివలన దిగులు పడకుడి.
సైన్యములకధిపతియగు యెహోవాయే పరిశుద్ధుడను కొనుడి
మీరు భయపడవలసినవాడు ఆయనే, ఆయన కోసరమే దిగులుపడవలెను
అప్పుడాయన మీకు పరిశుద్ధస్థలముగా నుండును.
అయితే ఆయన ఇశ్రాయేలుయొక్క రెండు కుటుంబ ములకు తగులు రాయిగాను
అభ్యంతరము కలిగించు బండగాను ఉండును
యెరూషలేము నివాసులకు బోనుగాను చిక్కువలగాను ఉండును
అనేకులు వాటికి తగిలి తొట్రిల్లుచు పడి కాళ్లు చేతులు విరిగి చిక్కుబడి పట్టబడుదురు.

11 వచనంలో ప్రవక్త యిలా అన్నాడు, "ఈ జనులమార్గమున నడువకూడదని యెహోవా దృఢముగా నాతో చెప్పియున్నాడు; నన్ను గద్దించి యీ మాట సెలవిచ్చెను" ఇక్కడ యెషయా

తన అభిప్రాయాలు లేక ధ్యానములు యిక్కడ వ్రాయడంలేదు. అతడు దేవుని ప్రవక్త. అతడు యూదాకు అందించేది కూడ దేవుని సందేశమే సుమా! (2 పేతురు 1:20, 21 చూడు). పౌలు యిలా వ్రాస్తున్నాడు. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమోతి 3:16, 17). క్రైస్తవులు ఒక గట్టి ప్రాముఖ్యమైన విషయాన్ని ఎరిగియుండవలెను లేఖనభాగాలు ఏవి సెలవిస్తాయో ఒక కచ్చితమైన స్పష్టమైన అవగాహన కలిగియుండాలి అదేమనగా లేఖనభాగాలు మనకు ఉపదేశించడానికి తప్పుదిద్దడానికి నీతియందు శిక్షణ చేయడానికి మనకెంతో ప్రయోజనకరమై యున్నవి.

జనులమార్గమున నడువకూడదనియు వారి విధానాలను అనుసరించకూడదనియు యెషయాను దేవుడు బ్రతిమలాడినంతపని చేశాడు. దేవుని విషయాలపట్ల అతడు చంచలుడుగా వుండకూడదని చెప్పినాడు. అతడు "వారు భయపడుదానికి భయపడకుడి దానివలన దిగులు పడకుడి" (12 వచనం). ప్రజలు రెజీను, మరియు పెకహు రాజులకు, బహుశా అష్షూరు వారికికూడ భయపడి యుండవచ్చు. కాని వారు భయపడవలసింది ఎవరికంటే "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" (కీర్తనలు 46:1). అదే హెచ్చరికతో కూడిన మాట క్రైస్తవులకు కూడ యివ్వబడింది (1 పేతురు 3:14 చూడు).

"బందుకట్టు" (12 వచనం) అనే విషయం దేన్ని తెలియజేస్తున్నదంటే ఉత్తర ఇశ్రాయేలు రాజ్యాలు యూదాకు వ్యతిరేకముగా ఆరాము (సిరియా)తో చేసుకున్న సంధిని గురించి తెలియజేస్తుంది. పాతనిబంధనలో సంభవించే సంభవాలు ఆ రాజ్యంలోని అంతరంగిక అలజడులు ద్రోహ కార్యాలను గూర్చి ప్రస్తావిస్తున్నాయి.[4] ఆ విషయాలు ఏమైయుంటాయంటే ఈ దమస్కు సమరయనులకు బైటనున్న శత్రుశక్తులు ఆహాజురాజును పదద్రోయాలని పన్నాగం పన్ని వున్నాయి. ఈ పనిలో వారికి యూదాలో వున్న కుట్రదారులు వీరితో చేయికలుపుచున్నారు.

"సైన్యములకధిపతియైన యెహోవాను మాత్రమే పరిశుద్ధునిగా పూజించాలి" 13వ వచనాన్ని యెషయా ప్రజలకు గుర్తు చేస్తున్నాడు. దేవుని ప్రజలకు భయపడడానికి అవిశ్వాసులకు (అనగా దేశాలకు) భయపడడానికి మధ్య ఎంతో తేడా యున్నది. ప్రభువుకు "భయపడటం" అంటే ఆయనకు చెందవలసిన గౌరవమర్యాదలు ఘనత ప్రభావాలు ఆపాదించి ఆయన స్థానాన్ని ఆయన కివ్వాలి సొలొమోను మహారాజు యిలా చెప్పాడు "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము" (సామెతలు 1:7). మనము ఆ "భయం" అనేది దేవునినుండి మనలను పారద్రోలునట్టి భయం కాదు గాని ఆయనకు యివ్వవలసిన గౌరవాన్ని మనం ఆయనకు ఆపాదించునట్లుగా చేయగల్గిందే "భయం" అంటే ఇది క్రొత్తనిబంధనలో కూడ చెప్పబడినది.[5] ప్రభువును మన హృదయాల్లో ప్రతిష్ఠించుకున్నందువలన మనము ఆయన వాక్యాన్ని బలపరిచేవారము గాను, ఆయన చిత్తాన్ని మన జీవితాల్లో నెరవేర్చుకొనే వారముగాను, మనం జీవించగలము.[6] ఎప్పుడైతే యెషయా, ప్రభువును ఒక పరిశుద్ధ దేవునిగా చూచినాడో అప్పటి నుండి ఆయన యొక్క శక్తి ప్రభావాలను ఆకళింపు చేసుకొనగల్గినాడు (యెషయా 6:1 చూడు).

"అయితే ఆయన ఇశ్రాయేలుయొక్క రెండు కుటుంబములకు తగులు రాయిగాను అభ్యంతరము కలిగించు బండగాను ఉండును యెరూషలేము నివాసులకు బోనుగాను చిక్కువలగాను ఉండును" (14 వచనం). ఇక్కడ "పరిశుద్ధ స్థలము" అనగా ఆయన "పరిశుద్ధత" దేవుడు తన పరిశుద్ధంతటిలో నివసించు స్థలము. ఆయనను ఆశ్రయించిన జనులకు సైతానుశక్తులనుండి రక్షణ విశ్రాంతి లభించును. దేవుడను గ్రహించిన పరిశుద్ధ స్థలమును తృణీకరించిన వారికి ఎలాంటి నష్టం వాటిల్లుతుందో అన్న విషయాన్ని విదురీతులైన క్రియా పదముల ద్వారా వివరించబడినది. ప్రభువునందు నమ్మికయుంచని వారు "తొట్రిల్లుతారు"; మరియు "పడిపోతారు," "కాళ్లు చేతులు విరిగిపోతాయి," "చిక్కుబడి," "పట్టబడతారు" (15 వచనం; చూడు రోమీయులకు 9:33; 1 పేతురు 2:6-8).

> ఈ ప్రమాణవాక్యమును కట్టుము, ఈ బోధను ముద్రించి నా శిష్యుల కప్పగింపుము. యాకోబు వంశమునకు తన ముఖమును మరుగుచేసికొను యెహోవాను నమ్ముకొను నేను ఎదురుచూచుచున్నాను ఆయనకొరకు నేను కనిపెట్టుచున్నాను. ఇదిగో, నేనును, యెహోవా నా కిచ్చిన పిల్లలును, సీయోను కొండమీద నివసించు సైన్యముల కధిపతియగు యెహోవావలని సూచనలుగాను, మహత్కార్యములుగాను ఇశ్రాయేలీయుల మధ్య ఉన్నాము.

తర్వాత యెషయా, "ఈ ప్రమాణవాక్యమును కట్టుము, ఈ బోధను ముద్రించి నా శిష్యుల కప్పగింపుము" (16 వచనం). ఈ వాక్యమేమి చెబుతుందంటే వ్రాయబడిన గ్రంథంపు చుట్ట మీద అధికార ముద్రవేసి దానియొక్క శ్రేష్ఠతను స్పష్టం చేస్తు దానినెవరు కదిలించి హాని చేయకుండ భద్రపర్చడం అనే పురాతన ఆచారాన్ని గురించి ఈ విధముగా యెషయా యొక్క ప్రవచనాలకు భవిష్యత్‌లో ఎవరు ఏమి కలపకుండ మరియు అతడు చెప్పిన దానికి ఎలాంటి నిందలు తలెత్తకుండ ఎంతో జాగ్రత్తగా భద్రపరచబడినవి.

17 మరియు 18 వచనాలు యెషయా యొక్క ఓపిక ("నేను ఎదురు చూచుచున్నాను") అంతే గాక ఎంతో నమ్మకంతో ("నమ్ముకొని యున్నాను") ప్రభువు యొక్క వాగ్దానం నెరవేరునట్లు ఎదురుచూస్తున్నాడు "ఇదిగో ప్రభువు నాకిచ్చిన పిల్లలు" అనే మాటలు యెషయా గారి పిల్లలను సూచిస్తున్నాయి దానికితోడు ఆ పేర్లు కూడ దేవుని మీద యెషయాకు పూర్తి నమ్మకం వుందన్న విషయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఇదేవిధమైన పదజాలము హెబ్రీయులకు 2:13లో వాడబడినది, అది క్రీస్తు సహోదరులను అనగా ఆయన రక్షించిన వారిని గురించి.

> వారు మిమ్మును చూచి – కర్ణపిశాచిగలవారియొద్దకును కిచకిచలాడి గొణుగు మంత్రజ్ఞులయొద్దకును వెళ్లి విచారించుడని చెప్పునప్పుడు జనులు తమ దేవునియొద్దనే విచారింపవద్దా? సజీవులపక్షముగా చచ్చిన వారియొద్దకు వెళ్లదగునా? ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును విచారించుడి; ఈ వాక్యప్రకారము వారు బోధించనయెడల వారికి అరుణోదయము కలుగదు. అట్టివారు ఇబ్బంది పడుచు ఆకలిగొని దేశసంచారము చేయుదురు. ఆకలిగొనుచు వారు కోపపడి తమ రాజు పేరను తమ దేవుని పేరను శాపములు పలుకుచు మీద చూతురు; భూమితట్టు తేరి చూడగా బాధలును అంధకారమును దుస్సహమైన వేదనయు కలుగును; వారు గాఢాంధకారములోనికి తోలివేయబడెదరు.

19 నుండి 22 వరకు యెషయా యూదా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుచున్నాడు "మీరు" అనేది సంయుక్త పదజాలము (19 వచనం). కర్ణపిశాచి గల వారి యొద్దకు, గొణుగు

మంత్రజ్ఞుల వద్దకు వెళ్ళి విచారించండి అని వీళ్ళకు సలహాయిచ్చే వారిని గురించి జాగ్రత్తగా యుండవలెనని వీరిని హెచ్చరించుచున్నాడు. ఇక్కడ ప్రస్తావించబడిన పదకొండు సందర్భాలను అనగా "కర్ణపిశాచములు" మరియు "మంత్రగాళ్ళు" పాతనిబంధనలో కనబడుచున్న ఈ మాటలు వీటి వద్దకు వెళ్లి విచారించడాన్ని గురించి ఎంతో గట్టిగా హెచ్చరించుచున్నది. మోషే ధర్మశాస్త్రము యిలాంటి అలవాట్లను ఖండించుచున్నది.[7] ఎలాంటి మార్గము లేక ఎంతో కలత చెందుచూ సౌలు కర్ణపిశాచాలను తప్పని సరిగా విచారించవలసి వచ్చింది. అలా చేసే ప్రజానీకాన్ని తన రాజ్యం నుంచి వెళ్ళగొట్టినటువంటి వాడు (1 సమూయేలు 28:9 చూడు). (అతడు తన ఆజ్ఞ ఉల్లంఘించడం వలన ఆయన మరణించవలసి వచ్చింది; 1 దినవృత్తాంతములు 10:13.) అవినీతికి కారకులైన ఐగుప్తీయులు యిలాంటి అలవాట్లకు ఒడిగట్టినారు అంటూ యెషయా 19:3 చెబుతుంది. ఒక వ్యాఖ్యానకర్త ఈ విధముగా వ్యాఖ్యానించాడు "విశ్వాసము లేకపోవుటవలననే యిలాంటి మూఢనమ్మకాలకు గురవుతున్నారు."[8] వాస్తవానికి మనం యుగం యిలాంటి విశ్వాస లోటును కలిగియున్న పరిస్థితులకు ప్రతీకగా నిల్చుచున్నది, ఈ మంత్రతంత్రాలకు సంబంధించిన వాఙ్మయం (పుస్తకాలు) బుక్ షాపులు కావలసినన్ని వున్నాయి.

ప్రజలు దేవుని వద్ద విచారింపతగరా? సమృద్ధి జీవమును జీవించుట కొరకైన నడిపింపుకు కావలసిన ప్రశ్నలకు తగిన సంపూర్ణ జవాబులు మనకు లేఖన భాగాలు అందిస్తున్నాయి. దేవుని వాక్యాన్ని ఆసక్తితో చదివే విద్యార్థులుగా మనం వున్నామా? అపవాది శోధిస్తు వుండగా ఆయనపై ప్రశ్నల సవాలు విసరుచుండగా యేసు లేఖన భాగాలు ఎత్తి చూపుచు సూటిగా జవాబులు చెప్పినాడు (మత్తయి 4:4, 7, 10). మరి మనం కూడ శ్రమలు సంభవించినప్పుడు అదే పని చేస్తున్నామా?

"ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును విచారించుడి" (20 వచనం) అనేది ప్రవక్త ఎంతో ఎలుగెత్తి కేక వేస్తున్న మాటలు John N. Oswalt యిలా అంటున్నాడు.

> ప్రతి తరంలోని సంఘం ఈ మాటలు నూతనంగా వినవలసియున్నది. నమోదుచేయబడిన దేవుని వాక్కుకు విభిన్నంగా వున్న క్రైస్తవ్యం చీకటితో కూడుకొని యున్నది. బైబిలు దేవుని వాక్కు అన్న విషయాన్ని క్రైస్తవ సంఘం ఒప్పుకొనేంతవరకు, ఆ సంఘానికి ఎలాంటి అధికారం గాన్ని, ఆదిపత్యంగాని, వెలుగు గాని, యుండనే యుండదు.[9]

దేవుని యొక్క వెలుగును తృణీకరించడం ద్వారా ఎంత భయంకర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందో అన్న విషయాలను గూర్చి 21 మరియు 22 వచనాల్లో వివరించబడి యున్నది. ఈ చీకటిని గురించి వివరించడానికి మూడు రకాల మాటలు వాడబడినవి. "చీకటి" అనేది పాపాన్ని గూర్చి అలంకార ప్రాయంగా బైబిల్లో చెప్పబడినది. 1 యోహాను 1:5–7 వరకు వున్న యోహాను అంటున్న మాటలకు మనం గుర్తించుకోవాలి:

> ... మేమాయనవలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా – దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతో కూడ సహవాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు

రక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును.

---

సూచనలు

[1]ఈ పేరు యెషయా గ్రంథంలో మరియు 2 రాజులు గ్రంథంలో హెబ్రీ భాషలో ఒకే విధంగా ఉచ్చరించబడ్డాయి. [2]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 91. [3]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 94. [4]2 సమూయేలు 15:12; 2 రాజులు 12:20; 15:15; యిర్మీయా 11:9; యెహెజ్కేలు 22:25 చూడు. [5]అపొస్తలుల కార్యములు 9:31; 1 పేతురు 2:17; ప్రకటన 14:7 చూడు. [6]"ప్రతిష్ఠించుట" అనే గ్రీకు పదమునకు "పవిత్రమని" అర్థం (చూడు 1 పేతురు 3:5). [7]లేవీయకాండము 19:31; 20:6; ద్వితీయోపదేశకాండము 18:9–14 చూడు. [8]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 236. [9]Ibid., 238.

---

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ సందేశపూరితమైన నామము ❖❖❖
### (8:1–4)

దేవుని వాక్కు యెషయాకు ప్రత్యక్షమై అతని రెండవ కుమారునికి "మహేరు షాలాల్, హాష్ బజ్" అనే నామకరణం చేయవలసిందిగా ఆజ్ఞాపించెను, దీనికి "విశ్వరూపమును షోమ్రోను దోపుడు సొమ్మును ఎత్తికొని పోవుట" అని అర్థం.

ఆ విధముగా నీ కుమారునికి నామకరణము చేయుము "నీ యిద్దరు శత్రువులు నాశనమవుతారు" అనేదేంటో మీరు వూహించుకొనగలరా? మహేరు షాలాల్ హాష్ బజ్ అనే పేరు బహిరంగంగా ఉచ్చరించినప్పుడల్లా ఆరాము (సిరియా) మరియు ఇశ్రాయేలును గురించిన ప్రవచనం అని అర్థం. ఈ ప్రవచనంలో వున్న ఆంతర్యమేమనగా నీ కుమారుడు "నాయనా" లేదా "అమ్మా" అంటూ మాటలు నేర్చుకొనే నాటిలోపు అష్షూరు వారి ధళాలు ఆ రెండు రాజ్యాలను లొంగదీసుకుంటాయి అని అర్థం.

రెండు రాజ్యాల నాశనం గురించి ప్రకటించబడిన ఈ నామమును గురించి మనం ఈ రోజున ఏమి నేర్చుకోగలం?

*దేవుని యొక్క నమ్మకతను గురించి మనం గుర్తు చేయబడినాము.* ప్రవచనం నెరవేర్చ బడింది దేవుని ఔన్నత్యం బయలుపరచబడినది. ఊరియా, జెకర్యాలు యిద్దరు యిందుకు సాక్షులై యున్నారు అనగా ఆ ప్రవచనం తూచ తప్పక నెరవేర్చబడిందని స్పష్టం చేశారు. సాక్షులుగా యున్నారు.

ప్రభువుయొక్క వాక్కును మనం గుర్తించుకుందాం "లేఖనము నిరర్థకము కానేరదు గదా; దేవుని వాక్యమెవరికి వచ్చెనో వారే దైవములని చెప్పినయెడల–నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు" (యోహాను 10:35). దేవుడు అబద్ధమాడడు (తీతు 1:2) దేవునివాక్యమంత బలమైన సాక్ష్యం మరేది లేదు.

*దేవుడు పాపాన్ని ఎంత ద్వేషిస్తున్నాడో అన్న విషయాన్ని మనం గ్రహించునట్లు చేయబడినది.* ఈ రెండు రాజ్యాలు దేవునితో నిలువలేదు గనుక దేవుడు కూడ వారితో నిలువ లేదు. ఆయన నాయకత్వాన్ని నడిపింపును వారు తృణీకరిస్తూ వారి మార్గంలో నడిచారు.

ఔను, దేవుడు కూడ మనం పాపంచేస్తుంటే మనకేలాంటి సహాయముగా నిలువడు సుమా! అది ఎలాంటి పాపమైనా సరే, ఆ పాపాన్ని ప్రోత్సహించే వాడెటువంటి వాడైనా దేవుడు వ్యతిరేకిస్తాడు, సహించడు. ఆయన పాపం ద్వారా శోధించబడడు లేదా ఆయన ఏ దేశాన్నయినా పాపం చేయడానికి పురికొల్పడు. దుష్టత్వం అనేది ఆయన స్వభావానికి వ్యతిరేకం, ఒక రోజున దాన్ని సర్వనాశనం చేస్తాడు.

*దేవుని ప్రణాళికలో ఒక భాగం మనకు బోధించుటకై నిలిచియున్నది.* "మహేరు షాలాల్ హాష్ బజ్" అనే పేరుకు గల ఉద్దేశం దానిలోని సందేశాన్ని ఆ తరం ప్రజలముందు వుంచాలి అనే వుద్దేశంతో కూడుకొనియున్నది. దేవుడెల్లప్పుడు బోధించడానికి సంసిద్ధుడైయున్నాడు. ప్రజలు ఆయనను తృణీకరించినా ఆయన మాత్రం సత్యాన్ని వారిముందు వుంచడానికి ఎల్లప్పుడు చురుగ్గా పనిచేస్తూ తిరిగి వారిని ఆకట్టుకొని అక్కున చేర్చుకోవాలని సంసిద్ధుడై యున్నాడు.

మనిషికున్న నీతి నిర్ణయ స్వభావాన్ని దేవుడు త్రోసివేయడు. నిర్ణయం, నిశ్చయం చేసుకొనే స్వభావాన్ని మనకు కూడ ప్రసాదించాడు. తద్వారా ఆయనకు మనం మనహృదయాల నుండి పూర్తి విధేయతగా జీవించడానికి నిశ్చయించుకోవచ్చు. దేవునికి మనస్సులేని వ్యక్తులు అవసరం లేదు. ఆయన చెప్పే విషయాలను విని ఆయన చిత్తాన్ని నెరవేర్చేవారే ఆయనకు కావలసియున్నది.

ఈ "మహేరు షాలాల్ హాష్ బజ్" అనే పేరు నాకు ససేమి రావద్దు అని మనం అనవచ్చు. అబ్బో యిది ఎంతో కలత కలిగిస్తుంది. సరే దీని గురించి మరో విధముగా ఆలోచిద్దాం. నీపేరులో దేవుని సందేశం గనుక యిమిడి యున్నట్టయితే నీ కెంతోగొప్ప ఆధిక్యత కదా? ఎందుకంటే ఎవరైనా మీ పేరు పెట్టిపిలిస్తే దేవుని సందేశం, ప్రవచనం బైటకు వస్తుంది. నీ నామం ద్వారా ప్రతిరోజు దేవుని నిత్యప్రణాళిక నెరవేర్చడం నీవు అనుదినం చూచే భాగ్యం లభిస్తుంది.

"క్రైస్తవుడు" అనేమాట ఈ రోజుల్లో వాస్తవంగా వున్నది. మనం ఎవరిమో మనం ఎందుకున్నామో అన్న వుద్దేశాన్ని వ్యక్తం చేస్తుంది. ఈ నామం (పేరు) ఉచ్చరించినపుడల్లా యేసు అభిషిక్తుడని ప్రకటించుచున్నామని అర్థమవుతుంది. మనము ఈ పేరు భావానికి అనుగుణంగా జీవించుదము గాక మరియు మన చుట్టూ వున్న వారు కూడ ఆ సందేశాన్ని అర్థం చేసికొందురు గాక!

## ❖❖❖ షిలోహు లేదా యూఫ్రటీసా? ❖❖❖

## (8:5–10)

ప్రజలు యెహోవాను త్యజించినారని మరియు నిర్మలంగా పారుతున్న షిలోహు జలాలను కూడ త్యజించినారని యెషయాకు తెల్పబడింది. దానికి కారణంగా వారు అష్షూరు వారిని మరియు బలమైన యూఫ్రటీస్ విస్తార జలాన్ని ఎదుర్కొవలసి వస్తుంది. వారే గనుక

ప్రభువును నమ్ముకొని ఆయనను ఆధారం చేసుకొని యున్నట్టయితే వారు ఎంతో సరళమైన, కృపాసహితమైన పారుచున్న దైవ జలాలు ఆస్వాదిస్తారు, అనుభవిస్తారు. దేవుని ఆదరణను, రక్షణ, ఆయన బలాన్ని వారు అనుభవిస్తారు. దేవుని వాక్కు పై వారు తిరుగుబాటు చేశారు కాబట్టి, యూఫ్రటీసు బలమైన జలాల ప్రవాహానికి వారు తట్టుకోవలసివస్తుందని హెచ్చరించబడినారు. ఈ జలాలు వారి పైకి పొంగిపొరలి గొంతుల దాకా వచ్చి వారిని సర్వనాశనం చేసింది. వారందరూ నశింపరు గాని కొంత శేషము విడిచి పెట్టబడతారు, కాని అది వారిపై భయంకర శిక్షకు కారణమవుతుంది.

ఇక్కడ ఈ ప్రవచనము ఒక హెచ్చరికతో కూడుకొనియున్నది. జరుగబోవు సంగతుల గురించి వ్యక్తమయింది. దైవోక్తిని వారెలా ఎదుర్కోవాలో అన్న స్పందన ప్రజలనుండి రావాలి. దేవునినుండి వచ్చే హెచ్చరికకు మనమేం చేయాలి?

*మొదటిగా, మనం ఆ హెచ్చరికను వినాలి.* నాశనం చేయక ముందు దేవుడు ఒక హెచ్చరికను తప్పక యిస్తాడు. ఆయన తన తీర్పుకు కృప కనికరాలను ఎప్పుడు జతపర్చేయుంటాడు.

వారు గనుక మారుమనస్సు పొందకపోతే వారికేం సంభవిస్తుందో ప్రజలు వినగలరు. వెయ్యి మైళ్ళ ప్రయాణం ఒక అడుగుతోనే ప్రారంభమవుతుంది, అదే విధముగా దేవునివైపు మరలుటకు ఆయన వుద్దేశాలు వినడం ద్వారానే. అయ్యో దేవుని వాక్కు వినడం ఎలాగో నాకు తెలియదు అని మాత్రం చెప్పవద్దు సుమా!

*మనము నడుములు కట్టుకోవాలి.* “నడుములు కట్టుకోవడం” అనే మాట ఈ వాక్యభాగంలో రెండుసార్లు చెప్పబడినది (9 వచనం). ఎందుచేతనంటే పురాతన కాల ప్రజలు కాళ్లవరకు జాలువారే పెద్దపెద్ద అంగీలు తొడిగేవారు. ఆ అంగీని ఒక బెల్టు లేక దట్టీతో బిగించి కట్టుకుంటే గాని వారు పరుగెత్తలేరు.

దీనికి మనం చెప్పుకునే అర్థమేమనగా “సంసిద్ధంగావుండండి” లేదా “సంసిద్ధంగా వుండండి” అని అర్థం. శిక్ష తీర్పుమనపైకి వచ్చిపడుతుందనే సందేశం మనం దాన్నెదుర్కోడానికి సంసిద్దులుగా యుండాలని హెచ్చరించవలసియున్నది.

*ఆ సందేశం మనలను ఓడించగల్గునట్లు చేయాలి.* 9 వచనంలో చూచినట్లయితే “ఓడిపోవుదురు” అంటూ ముమ్మారు కనిపిస్తుంది. ఇక్కడ ఈ దృశ్యాన్ని మనమెలా అర్థం చేసుకోవాలంటే ఒక కుండ లేక వాజు డజనులకొద్ది ముక్కలు ముక్కలుగా చేయబడడం వలె వుంటుంది. అనగా ఆ సందేశం ద్వారా వారి హృదయాలు ముక్కలు ముక్కలుగా అవవలసియున్నది వారు ఓడిపోవుదురు అన్న తీర్పు వినిన వెంటనే వారు మారుమనస్సు పొందవలసి యున్నది.

లేఖన భాగాలో ఈ సందేశం పదేపదే కనుపిస్తునే వున్నది: మారుమనస్సు పొందాలి అన్న హెచ్చరిక అది అనేక విధాలుగా యివ్వబడినది ప్రతిపేజిలో యిది కనిపిస్తుంది. ఒక ఆత్మీయ హృదయం దేవుని హెచ్చరిక వినినంతనే తన్నుతాను తగ్గించుకొని దేవునివాక్కుముందు ఎంతో విధేయతతో నిలువవలసియున్నది.

ఇదిగో తీర్పు వచ్చిపడుతుంది అనునటువంటి దైవసందేశానికి మనమెలా సంధించాలి? దాన్ని మనం ఎంతో సిద్ధపాటు కలిగిన హృదయంతో, తగ్గింపు హృదయంతో ఆతురతతో వినాలి.

మనమంతా ఒక నిర్ణయం చేయాలి: ఆ జలం షిలోహుజలమా లేక యూఫ్రటీసు జలమా? మనం ఆ నది దగ్గరకు వెళ్ళుట లేదా మరేదో రకమైన నది మనపైకి వస్తుంది సుమా! అది ఒకవేళ శాంతియుత, నిమ్మళమైన షిలోహు జలాలైన అయుండవచ్చు లేదా బలంగా పొంగిపొరలుచూ భీభత్సాన్ని సృష్టించే యూఫ్రటీసు జలాలైన అయి యుండవచ్చు మనమైతే షిలోహునే కోరుకొందుము గాక!

### ❖❖❖ ఎలాంటి విపత్తుకైనా ఒక కవచము ❖❖❖
### (8:11-22)

ప్రభువు గొప్ప శక్తిప్రభావాలతో నాతో మాట్లాడియున్నాడు అని యెషయా చెప్పియున్నాడు. తన ప్రజలు బ్రతుకుతున్న విధానంలో అతడు బ్రతుకకూడదు. ఎంతో క్లిష్టసమయాలు రాబోవుచున్నవి అయితే యెషయా ఈ శ్రమ దినాలను తప్పించుకొని బ్రతకాలని హెచ్చరించబడినాడు.

మనం ఎంతో సూక్ష్మంగా చూచినట్లయితే మనకొక రుచికరమైన పాత్రను సిద్ధం చేయుమని దేవుడు యెషయాకు చెబుతున్నట్లు మనం కనుగొంటాం. చీకటి అలుముకున్న రోజుల్లో మనచుట్టూ విషాద ఛాయలు కమ్ముకొనియుండగా మనమెలా బ్రతుకగలం?

*యెషయా మొదటిగా చెప్పింది, "భయపడకు"* అని. అవిధేయులైన వారి పన్నాగాలకు భయపడవద్దు అని నమ్మకమైన ప్రజలకు చెప్పబడింది. వారు దేవునికి మాత్రమే భయపడవలెను. వారు గనుక దేవుని పట్ల గౌరవం ఆయన వాక్యం పట్ల నమ్మకంవున్నట్టయితే వారేలాంటిదానికైనా ఎవరికైనా వారు భయపడనవసరం లేదు. వారికిలా చెప్పబడింది "సైన్యములకధిపతియగు యెహోవాయే పరిశుద్ధుడను కొనుడిమీరు భయపడవలసినవాడు ఆయనే, ఆయన కోసరమే దిగులుపడవలెను అప్పుడాయన మీకు పరిశుద్ధస్థలముగా నుండును" (13 వచనం).

*రెండవదిగా, "దేవున్ని మీ ఆలయముగా చేసుకొనండి అని" యెషయా చెప్పియున్నాడు.* ఇక్కడ "ఆలయం" అంటే అపాయం, నష్టంనుండి ఎవరైతే కాపాడబడగలరో "ఆలయం" అంటారు. దేవుడు తన వారిని, ఎవరైతే ఆయననుండి మరలుతారో వారికి ఆయన అడ్డుగా అడ్డంకుగా నిలుస్తాడు యెషయా యిలా అంటున్నాడు "అయితే ఆయన ఇశ్రాయేలుయొక్క రెండు కుటుంబములకు తగులు రాయిగాను అభ్యంతరము కలిగించు బండగాను ఉండును యెరూషలేము నివాసులకు బోనుగాను చిక్కువలగాను ఉండును" (14 వచనం). దేవుడు మనకవచంగానైనా వుండగలడు లేదా బండగానైనా నిలువగలడు. నిర్ణయం మనేది ఆయనను గనుక మనకవచముగా ఒప్పుకున్నట్లయితే ఆయన మనకు కవచంగా నిలువగలడు సుమా! ఆ కవచము లోపలవున్నంత వరకు మనకు ఎలాంటి హాని లేదు ఎవరూ హాని చేయరు కూడ. ఒక వేళ ఆయనకు అడ్డుబండగా నిలిచియుంటే మనపాటు భయంకరంగా వుండడమే గాక ఆ పాటు పెద్దపాటుగా నిలుస్తుంది.

ఎవరైతే దేవునిలో లంగరు వేయబడియున్నారో అతడు కీర్తనాకారుడైన దావీదుతో యిలా చెప్పవచ్చు "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు కావున భూమి మార్పునొందినను నడిసముద్రములలో

పర్వతములు మునిగినను వాటి జలములు ఘోషించుచు నురుగు కట్టినను ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము" (కీర్తనలు 46:1-3).

*మూడవదిగా, "మనము దేవుని కొరకు ఎంతో విధేయతతో వేచియుండవలెను."* అంటున్నాడు యెషయా. "యాకోబు వంశమునకు తన ముఖమును మరుగుచేసికొను యెహోవాను నమ్ముకొను నేను ఎదురుచూచుచున్నాను ఆయనకొరకు నేను కనిపెట్టుచున్నాను" (8:17). భవిష్యత్‌లో విపత్తు దాగి యున్నదని యెషయాకు బాగుగా తెలిసియున్నది. కాని అతడు సర్వశక్తి మంతుడైన దేవుని నమ్ముకొని ఆయన చర్యలు కొరకు ఎంతో నమ్మికతో వేచి యున్నాడు.

ఇక్కడ వేచియుండడమంటే దేవుని వాక్కుతో నిలిచిజీవించుట అని కూడ అర్థం. యెషయా యిలా అన్నాడు "ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును" (20 వచనం). ఈ మధ్యకాలములో - ప్రవచన ప్రకటననుండి దాని నెరవేర్పు మధ్యకాలములో - యెషయా మరియు దేవుని విశ్వాసులు దేవుని వాక్యమందు నిలిచియుందురు. మనము వేచియున్నప్పుడు దేవుని చిత్తములో జీవించవలెను.

దుర్ఘటన సంభవిస్తుందని యెషయా యెరిగియున్నప్పటికి ఏ హాని కలుగకుండునట్లు అతడు దేవునిచేత ఆదుకోబడునని యెరిగినవాడై ఏ చింతలేకుండ ఉన్నాడు. జీవంగల దేవునిచేత వాగ్దానం చేయబడిన నిరీక్షణ మరియు అభయమందు నమ్మిక కలిగి వేచియుండగలడు.

మనం జీవితంలో చీకటి పరిస్థితులను చూస్తుంటాము. అలాంటప్పుడు మనపైకి భవిష్యత్‌లో ముంచుకొని వచ్చే బాధలు, శ్రమలవిషయంలో మనమెలా సంసిద్ధులుగా ఉంటాం చెప్పండి? అలాంటపుడు మనకేదో పైకి పూతలుపూసి చేసే వైద్యం పనికిరాదు, మనకు బలమైన కవచం కావాలి. యెషయా అది మనకు యివ్వనేయిచ్చాడు గదా. ఇలా అంటున్నాడు "మనిషికి భయపడవద్దు, దేవునియొక్క పరిశుద్ధ ఆలయంలో ప్రవేశించండి, మనకే విపత్తువచ్చి మీదపడినా సరే భయపడకుండ దేవుని చిత్తంమీద ఆధారపడి విధేయతతో వేచివుందాం" దేవుడు మనలను నడిపిస్తాడు ఆయనే మనకు కవచంగా వుంటాడు, కాపాడుతాడు, ఆయనే భవిష్యత్ అరణ్య అనుభవంగుండా మనలను తీసుకొని వెళతాడు, చివరకు తన చెంతకు క్షేమంగా చేర్చుకుంటాడు.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ అష్షూరు వారిపైకి వచ్చే జల ప్రళయం ❖❖❖
### (8:5-8)

దేవుని ప్రజలు ఏమి తృణీకరించినారని యెషయా చెబుతున్నాడంటే "ఈ జనులు మెల్లగా పారు షిలోహు నీళ్లు వద్దని" (6 వచనం). "షిలోహు" అనే మాట "*షాలేము*" అనేదానితో బహుశా సమానమని చెప్పవచ్చు. అంటే దాని అర్థం "శాంతి" అని అర్థం. షిలోహు జలాలు అని ప్రభువు వేతనకు తాను వివరిస్తున్నాడు ఆయన ఆ శాంతి జలము. ఆయన వైపే ఇశ్రాయేలీయులు మరలవలెను. అయితే తమ శత్రువులను జయించి నాశనం చేయగల

ఆయనపై వారు పూర్తిగా నమ్మికయుంచడం లేదు. దానికి బదులువారు తిగ్లత్పిలేసెరు మరియు అష్షూరును కిరాయికి (అద్దెకు) తీసుకున్నారు.

దానికి ఫలితంగా దేవుడు వారి మీదికి "కాగా ప్రభువు బలమైన యూఫ్రటీసునది విస్తార జలములను, అనగా అష్షూరురాజును అతని దండంతటిని వారిమీదికి రప్పించును; అవి దాని కాలువలన్నిటిపైగా పొంగి ఒడ్డులన్నిటిమీదను పొర్లిపారును" (7 వచనం). ఇది అష్షూరు రాజు యొక్క ప్రాతినిధ్యాన్ని కనబర్చుతుంది. ఇక్కడొక అలంకార రూపకమైన హెచ్చరిక "నదియొక్క పాయలు దాని తీరాల (ఒడ్ల) పైగా పొంగిపొరలుతుంది" అంటూ హెచ్చరిక చేయబడింది.

అష్షూరు వారు యూఫ్రటీసు నదీప్రాంతంలో జీవించారు. అష్షూరు రాజధానియైన నినెవే యూఫ్రటీసునకు ఎంతో సమీపంలోని టై గ్రిస్ వద్ద యున్నది. ఆ రోజుల్లో టై గ్రిస్ (తిబెరియ) చుట్టూయున్న భూభాగం మరియు యూఫ్రటీస్ ప్రాంతమంతయు అష్షూరు వారితో పరిపాలించబడింది. దేవుడు యూదావారిపైకి అష్షూరీయులను ఒక తుఫానులా పంపించబోవుచున్నాడు. ఆ వరద "అవి యూదా దేశములోనికి వచ్చి పొర్లి ప్రవహించును; అవి కుతికల లోతగును. ఇమ్మానుయేలూ, పక్షి తన రెక్కలు విప్పునప్పటివలె దాని రెక్కల వ్యాపకము నీ దేశ వైశాల్య మంతటను వ్యాపించును" (8 వచనం). అది పొంగిపొరలి "కుతికలదాకా" ఎగిసిపడుతుంది. ఒక వేల నీటి ప్రవాహం గనుక గొంతులదాకా వస్తే ఎవడైనా ఈదగలడా, అతడు సహాయంకోసం కేకలువేయడా? ఇమ్మానుయేలు అనగా "దేవుడు మనకు తోడని" అర్థం, లేదా ప్రస్తుత సందర్భాన్నిబట్టి చూస్తే "దేవుడు మనకుతోడైయున్నాడు" అని అర్థం.